

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం | 28 ఏప్రిల్ 2025


# రాజకీయ కోణంలోనే వీరయ్య హత్య?

**వైకాపా నాయకుడు సురేష్‌పై అనుమానాలు**

**వీరయ్య అనుచరులు సురేష్, చౌదరి, సిద్ధాంతి, పలువురిపై అనుమానాలు**

**ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ వేగవంతంగా దర్యాప్తు**

**సంఘటన జరిగిన ఐదు నిమిషాల్లో ఎస్పీ నిఘానీడలో పర్యవేక్షణ**

**ఇరవై పోలీస్ బలగాలను ఏర్పాటు చేసిన ఎస్పీ**

**ఆరు రోజులు ఒంగోలులో మకాం వేసిన నిందితులు**

**వైకాపా నాయకులు హత్య చేశారంటున్న రాజకీయ విశ్లేషకులు**







సూర్యప్రతినిధి, ఒంగోలు

తెదేపా నేత వీరయ్యచౌదరి హత్యకేసులో రాజకీయ కోణం బహిర్గతమవుతోంది. వీరయ్యను హతమార్చేందుకు ఒంగోలులో ఆరు రోజుల పాటు రెక్కీ నిర్వహించారంటే దీని వెనుక ఓ పార్టీకి చెందిన నాయకుడి హస్తం స్పష్టంగా కనిపిస్తుంది. నాగులుప్పలపాడు మండలం మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య ఘటనలో రాజకీయ నాయకుల హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన సురేష్ పెద్ద బంగారు వ్యాపారవేత్తగా పేరుంది. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎం.సురేష్ పలు కార్యక్రమాలు చేసేటప్పుడు టిడిపి నేత వీరయ్య అడ్డుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. వీరయ్యకు అనుచరులుగా సురేష్, చౌదరి, సిద్ధాంతి ఉంటూ వారే ఒక పన్నాగం పన్ని హత్యగావించారనే కోణంలో పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య కేసును ఎస్పీ ఎఆర్ దామోదర్ వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన జరిగిన ఐదు నిమిషాల నుంచి జిల్లా నలుమూలలా భద్రతా బలగాలను మోహరింపజేసి నిఘా నీడలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఎస్పీ 20 పోలీసు బలగాల గాలిస్తున్నాయి. దర్యాప్తులో భాగంగా హత్య కోసం వాడిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. చిన్నగంజాం, నాగులుప్పలపాడు ఎంపిపిలపై కూడా అనుమానాలు వ్యక్తం కావడంతో వారిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. అయితే నిందితులు ఆరు రోజుల పాటు ఒంగోలులో మకాంవేసి పక్కాగా రెక్కీ నిర్వహించి వీరయ్యను హతమార్చినట్లు పోలీసులు నిర్ధారించారు. తెలుగు దేశం పార్టీలో క్రియాశీలకంగా ఉండి మంచి పేరు పొందిన ముప్పవరపు వీరయ్యను వైకాపా రాజకీయ నాయకుల చేతిలోనే హత్యకు బలైపోయాడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వీరయ్య హత్య సంఘటనపై ఎస్పీ దామోదర్ పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నారు. దర్యాప్తు తుది దశకు వచ్చినట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో ముప్పవరపు వీరయ్య హత్య కేసు మిస్టరీ వీడనుంది.



## కేంద్రం వైఫల్యంతోనే పహల్గామ్ ఘటన

**దేశంలో మనుస్మృతి రాజ్యాంగ అమలుకు బిజెపి ఉరుకులు**

**రాష్ట్రంలో అప్పులపై కూటమి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి**

**మీడియాతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో ప్రజల మానప్రాణాల కన్నా, ప్రధాని మోడీకి ఎన్నికలే ముఖ్యమయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశం సందర్భంగా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కే. రామకృష్ణ మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాంలో 28 మందిని ఉగ్రవాదులు పొట్టని పెట్టుకోవటం ప్రతి ఒక్కరు ఖండించాల్సిన విషయం అన్నారు. ఘటనపై కేంద్రం వెంకనే స్పందించి ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా భద్రత లోపాల వైఫల్యాల కారణంగా ఘటన చేసుకుందని ఒప్పుకోవటం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. ప్రధాని మోడీ హాజరుకాకుండా, బీహార్ ఎన్నికల సమావేశంలో పాల్గొనడం దుర్మార్గమన్నారు. దేశంలో కులాల మాతాల మధ్య చిచ్చుపెట్టి పాలన సాగించాలని చూస్తుందన్నారు. ఉగ్రవాదులు దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ఈ ఘాతుకం తలపెట్టిందన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, రావులపల్లి రవీంద్రనాథ్, నారాయణ, ఆర్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మే ఒకటి నుంచి లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మే ఒకటి నుండి 31 వరకు బాల బాలికలకు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమిలో వేసవి శిక్షణ క్యాంపు నిర్వహిస్తున్నట్లు అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 7.30 వరకు, 9 నుండి 10.30 వరకు సాయంత్రం 5.30 నుండి 7.30 వరకు కోచ్‌ల పర్యవేక్షణలో చిన్నారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఔత్సాహిక బాలబాలికలు ఫోన్ నెంబర్స్ 93982 60109, 8328298418ని సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని మురళీకృష్ణ కోరారు.





## నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే ఏలూరి

**ఉచిత కంటి వైద్య శిబిరంలో పలువురు వక్తలు**

పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సారధ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వెయ్యి మంది హాజరయ్యారు. 325 మందిని కంటి ఆపరేషన్లకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వ్యక్తులు మాట్లాడారు. నిరంతర ప్రజా సేవకుడిగా ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్య ప్రదాతగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండేపు ఆదినారాయణ, మార్టూరు అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఫరూక్, తెలుగుదేశం పార్టీ నాయకులు శివనాగేశ్వరరావు శివ, ఉప సర్పంచ్ సాదినేని రంగారావు, కొత్తపల్లి మధు పాల్గొన్నారు.

## కూటమితోనే మత్స్యకారులకు మహర్దశ

**ఎన్నికల్లో హామీని అమలు చేసిన సీఎం చంద్రబాబు**

**వేట నిషేధ సమయంలో రూ.20 వేలు సాయం**

**1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి**



పర్చూరు, మేజర్‌న్యూస్: మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించి సీఎం నారా చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో మత్స్యకారుల దశ మారిందని ఇక నుంచి మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగిందన్నారు. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయం అన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ. 10,000 నుంచి రూ. 20,000కు పెంచాం. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టిందని. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# టిడిపి అభివృద్ధికి గ్రామ కమిటీలు కృషి చేయాలి: బి.వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగు దేశం గ్రామ కమిటీలు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. తెలుగుదేశం అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో ఆదివారం మండలంలోని రేగులచెలక, ఏ.కొత్తపల్లి, అంబవరం గ్రామ కమిటీలు నియమించారు. అంబవరం గ్రామ కమిటీ అధ్యక్షుడుగా గుంటిమడుగు వెంకటరామరాజు, ప్రధానకార్యదర్శిగా రుద్రరాజు రాజేంద్ర, రేగులచెలక గ్రామకమిటీ అధ్యక్షుడుగా బొట్లాశ్రీనివాసులు, ప్రధానకార్యదర్శిగా తులాబందుల ఈశ్వరయ్య, ఏ.కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా మద్దులూరి వెంకటరాజు, ప్రధానకార్యదర్శిగా ఆవుల వెంకటసుబ్బయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ గ్రామకమిటీ కార్యవర్గాలు గ్రామాల్లో టిడిపి నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపి నూతన గ్రామకమి టీలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ఏ.కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల దంపతులు, నాయకులు పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు, కుక్కా తిరపతయ్య, యం.వి.నరసరాజు, చావా శేఖర్, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి



పిట్టలవానిపాలెం, మేజన్యూస్: మండలంలో మేము కూడా ధనవంతులు కావాలి అని చోటా నాయకులు తమ కార్యాచరణ చేస్తూన్నారు. దీనికి నిదర్శనమే ఖాజీపాలెం లోని నాలుగు ఎకరాలు ఆక్రమణ చేసి గోకులం షెడ్డు నిర్మాణాం చేపట్టడం. ఖాజీపాలెం నుండి చెర్లో పాలెం వెళ్లే మార్గం లో రహదారి ప్రక్కనే సుమారుగా నాలుగు ఎకరాలు ఆక్రమించి తమ స్వలాభాలు చూసుకుంటున్నారు. సదరు ఆక్రమించిన భూమిని కాటి కాపరులు పండించుకోవటం కోసమే వారికి అందించారు. గత పెద్దలు అయితే ఇదే అదునుగా చేసుకొని ఇప్పటి నాయకులు ఉన్న స్థలాన్ని కబ్జా చేసి మినీ గోకుల షెడ్ నిర్మాణం చేశారు. అసలు సంబంధించిన అధికారులు పత్రాలు సక్రమంగా లేకుండా నిర్మాణం కు ఎందుకు తెర లేపారు?మామూళ్ల మత్తులో ఇలా చేసారా అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఇప్పుడు ఏది చేసిన బాపట్ల శాసనసభ్యుని సొంత మండలం అవటం వల్ల ప్రజలు అయోమయంలో ఉన్నారు. అసలు ప్రభుత్వ భూమి ఆక్రమణ చేస్తే అధికారులు ఏమి చేస్తున్నారు అని ప్రజలు ప్రశ్నలు కురిపిస్తున్నారు. ఇప్పటికన్న ఆక్రమణ చేసిన భూమి ప్రభుత్వ అధికారులు దక్కించుకోవాలి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మానవత సేవా సంస్థ సేవలు అభినందనీయం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని చీరాల రూరల్ సమాజంలో మానవతా సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,శ్రీ సాయి సంస్థల అధినేత పి.ఉమామహేశ్వర అన్నారు. మానవతా సేవా సంస్థ సర్వసభ్య సమావేశం ఆదివారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడారు. విద్యా, ఆధ్యాత్మిక, సామాజిక రంగాలలో సేవలందిస్తూ మానవతా సేవా సంస్థ తమదైన గుర్తింపు పొందడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ఉత్తమ ఉగాది పురస్కారం అందుకున్న వడలి రాధాకృష్ణ, పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన హిమబిందు శశాంకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాగ వీరభద్ర చారి, హేమంత్ కుమార్ ఏకాంబరేశ్వర బాబు, బత్తుల బ్రహ్మారెడ్డి, రామకృష్ణ, మురళీకృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు మూలం రెడ్డి బిజెపి తీర్థం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామానికి చెందిన రాష్ట్ర మాజీ వేర్హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మూలం రెడ్డి ప్రసాద్ రెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. సెంట్రల్ కోల్ అండ్ మైన్స్ మినిస్టర్ కిషన్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ల ఆధ్వర్యంలో విజయవాడ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపిలోకి చేరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఏపీ మంత్రి సత్య కుమార్ యాదవ్‌లు ప్రసాద్ రెడ్డికు పార్టీ కండువా కప్పి బిజెపిలోకి స్వాగతం పలికారు. ప్రసాద్ రెడ్డి వైసీపీని వీడడంతో మండలంలో వైసీపీకి షాక్ తగిలినట్లు అయింది. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ బిజెపి నాయకులు మాడపాకుల శ్రీనివాసులు, తిండి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

అద్దంకి, మేజన్యూస్: ఉపాధి పనులకు వెళ్లిన కూలి గుండెపోటుతో మరణించిన సంఘటన మండలంలోని వెంపరాల గ్రామంలో శనివారం ఉదయం జరిగింది. వెంపరాల గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న ఫారం ఫాంట్ నిర్మాణ పనులకు అదే గ్రామానికి చెందిన దాసు(55) వెళ్తున్నాడు. శనివారం ఉదయం 7:20 సమయంలో గుండెలో నొప్పిగా ఉందని చెప్పడంతో స్థానికులు ఆటోలో అద్దంకి ఆసుపత్రికి తీసుకువస్తున్నారు. చక్రాయపాలెం సమీపంలోకి రాగా వారికి ఎదురైన 108 వాహన సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అయినప్పటికీ అద్దంకి ప్రభుత్వం వైద్యశాలకు తీసుకురాగా పరిశీలించిన డాక్టర్లు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతునికి భార్య ముగ్గురు సంతానం ఉన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: శ్రీ మహర్షి ఆశ్రమ గోశాలలో ఆదివారం హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో 45 రోజు దీక్ష పూర్తయిన సందర్భంగా సువర్చల దేవి సహిత ప్రసన్నాంజనేయ స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు శ్రీ మహర్షి ఆశ్రమం గోశాల వ్యవస్థాప కుడు బి బాబు నాగేంద్ర. ఉదయం గోపూజ రామదూత హనుమాన్ మూల మంత్ర హెూమం అనంతరం శ్రీ సువర్చలా దేవి సహిత ప్రసన్నాంజనేయ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం వంశీ అవధాని, రవితేజ అవధాని, పర్యవేక్షణలో జరిగినది. స్వామి వారి తరఫున మలిశెట్టి బాలాజీ భ్రమరాంబ దంపతులు, అమ్మవారి తరుపున బూర్ల శ్రీనివాసరావు భాగ్యలక్ష్మి దంపతులు కన్యాదాతలుగా ఉండి ఈ కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మీ బాబు నాగేంద్ర లీలాపద్మత దంపతులు, నారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, ఆంజనీ సురేష్ శ్యామలదేవి దంపతులు, రమేష బాబు శ్రీ లక్ష్మి దంపతులు, మామిడి రమేష్ గంగాభవాని దంపతులు, వేలగా గోపీచంద్ ప్రసన్నా దేవి దంపతులు, కొట్ర శ్రీనివాసరావు శ్రీదేవి దంపతులు, ఆదిలక్ష్మి, లక్ష్మీ, భారతీదేవి, సత్య, రమాదేవి, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం మహా ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



అమృతలూరు (భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం యాడవూరు గ్రామానికి చెందిన బొంత నాగరాజు,మూల్పూరు గ్రామానికి చెందిన రెడ్డి యానదమ్మ లు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో బొంత నాగరాజు కు రూ 1,53,452 లు రెడ్డి యానదమ్మ కు రూ 24,000 లు,మొత్తం రూ 1,77,452 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు ఆదివారం అందించారు.

## స్పీడ్ బ్రేకర్ వద్ద బైకుపై నుంచి పడి ఒకరికి గాయాలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తున్న నేపథ్యంలో ఎదురుగా రోడ్ పై నున్న స్పీడ్ బ్రేకర్‌ను గుర్తించక పోవడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెనుక వైపు కూర్చున్న భార్యకు తీవ్ర గాయాల పాలైన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం వేమూరు మండలం పెరవలి పాలెం గ్రామానికి చెందిన కమ్మెల అప్పారావు భట్టిప్రోలు మండలం లోని ఐలవరం వైపు నుండి 216వ జాతీయ రహదారిపై భట్టిప్రోలు వైపుకు తమ ద్విచక్ర వాహనంపై వస్తుండగా హైవే నుంచి తిరువీధుల వారి చెరువు సమీపంలో తారు రోడ్డుకు వస్తున్న క్రమంలో ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ పల్లంలో ఉండటం చేత గుర్తించలేకపోవడం తో ఒక్క సారిగా స్పీడ్ బ్రేకర్‌ను దాటే ప్రయత్నంలో వెనుక వైపు కూర్చున్న అప్పారావు భార్య ఒక్కసారిగా క్రిందకు పడిపోయి కొంచెం దూరం ముందుకుదొర్లి రావడంతో ఆమెకు బలమైన గాయాల య్యాయి. 108 కి సమాచారం అందించడంతో భట్టిప్రోలు ప్రాథమిక వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించుకుని మెరుగైన వైద్య సేవలకు తెనాలి తీసుకు వెళ్లారు. ఇంత ప్రమాదానికి కారణం రోడ్డు కు వేసిన స్పీడ్ బ్రేక్ కారణంగానే జరిగిందని, అధికారులు తక్షణమే దీన్ని తొలగించాలని పలువురు వాపోతున్నారు. లేనిపక్షంలో ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేక్ గుర్తింపు సిగ్నల్స్ అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## బెల్లపు ఊట ధ్వంసం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటుసారాయిని తయారుచేసే 2 వందల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు నగరం ఎక్సైజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సిఐ శ్రీరామ్ పసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం తన సిబ్బందితో దాడులు నిర్వహించగా దిండి పంచాయితీ జంపని వారి పాలెం లో మల అడవులలో దాసి ఉంచిన 200 లీటర్ల బెల్లపు ఊటరు కనుగొని అక్కడే ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## 'విద్యను ప్రోత్సహించడమే మా లక్ష్యం'



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రోటరీ కమ్యూనిటీ హాలు నందు గీతా యంగ్ సైంటిస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో వస్తు మార్పిడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 130 విద్యార్థులు పాల్గొని పాత పుస్తకాలు, న్యూస్ పేపర్స్, ప్లాస్టిక్ వస్తువులు మొత్తం గా 1800 కేజీలు అందజేశారు. పాత వస్తువు లకు సమానంగా నూతన విద్యా సంవత్స రంనకు ఉపయోగపడే రూ.21వేలు విలువు గల నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్స్, జామెంటరీ బాక్సలు ప్రతి నిధులు పంపిణీ చేశారు. ప్రతి విద్యా సంవత్సరం మొదలైన సమయంలో విద్యార్థుల దగ్గర సేకరించిన పాత వస్తువులకు పుస్తకాలు అందజేసి విద్యను ప్రోత్సహించడం జరుగుతుందని ప్రతినిధులు అన్నారు. కార్యక్ర మంలో వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామ కృష్ణ, బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామ కృష్ణ, గీతా సంస్థ కిరణ్, పద్మ, సుధ, నవీన, రీఫాత్, బాజీ, గుర్రం రాఘవ రావు, జాలాది కృష్ణ, డా.బాబూరావు, చీరాల కృష్ణమూర్తి, చారగుళ్ళ గురుప్రసాద్, జి.వైప్రసాద్, డి.వి.సురేష్ పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ తరగతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు శాఖా గ్రంధాలయంలో ఈ నెల 28 నుండి జూన్ 6వ తేది వరకు ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహించబడును. ఈ తరగతులకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు (15 సంవత్సరముల వయస్సు లోపు) విద్యార్థులకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో తెలుగు కథలు చదివించడం, రాయించడం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్, క్యారమ్స్, వివిధ అంశాలపై విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చుటకు స్వచ్ఛందంగా ఆసక్తి ఉన్న ఫ్యాకల్టీలు ముందుకు వచ్చి తమ సేవలు అందించగలరని గ్రంథపాలకురాలు కోరారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సాహించాలని ఆమె కోరారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com



# మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి: డి రమాదేవి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎన్నికలకు ముందు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉన్న కూటమి పార్టీలు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి. బాపట్ల పట్టణం అగ్రహారం లో గల పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఆదివారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా నాయకురాలు టి సుభాషిణి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి రమాదేవి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు తల్లికి వందనం, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, డ్వాక్రా



మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటిలో ఒకరు కాదు, ఎంతమంది విద్యార్థులుంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా , విద్యాసంవత్సరం పూర్తి అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు అమలు చేయకపోవడం అన్యాయమ న్నారు. రాష్ట్రంలో మహిళల మీద, చిన్నారుల మీద అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అరిక ట్టవలసిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుదేశం నాయకులు బెల్ట్ షాపులను ప్రభుత్వ షాపుల్లాగా నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకో వటం లేదని అన్నారు. అలాగే డ్వాక్రా మహిళలుకు రుణాలు ఇవ్వటంలో జిల్లా వ్యాప్తంగా అనేక బ్యాంకులో ఇబ్బ ందులు పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో యుటి ఎఫ్ జిల్లా నాయకురాలు సుదవాణి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నాయ కులు టి సుభాషిణి, ఎన్ లక్ష్మి, సిహెచ్ సుదీప్తి, వెంకటేశ్వ రమ్మ , దానమ్మ, స్పందన, నాంచారమ్మ, శారద,వైకుంఠం, వి చాందిని, ఎన్ పార్వతి,ధన కుమారి, ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు పద్యాల పోటీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావా రిపాలెం పార్క్ లో పిల్లలకు తెలుగు పద్యాలు పోటీ కార్యక్ర మం బంౖరెడ్డి రజని నిర్వహించి గెలుపొందిన విద్యార్థికి వివేకానందుని పుస్తకం బహుమతిగా అందచేసి బాగా చదువుకోవాలి అని వేసవి సెలవులు ను మంచిగా ఉపయో గించుకోవాలని చెప్పి పిల్లలందరికి బిస్కెట్స్ అందచేశారు.

## నేటి నుండి వేసవి విజ్ఞాన శిబిరం



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి శాఖా గ్రంధాల యంలో ఈ నెల 28వ తేది నుండి వచ్చే నెల 6వరకు ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహించా నున్న ట్లు గ్రంధ పాలకరాలు వి.విజయ కుమారి తెలిపారు. ఈ తరగతులకు ఆరవ తరగతి నుండి10వ తర గతి వరకు15 సంవత్సరముల వయస్సు లోపువిద్యార్థులకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించబడునని ఆమె తెలిపారు. ఇందులో కథలు చెప్పుట, కథలు చెప్పించుట, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, క్యారమ్స్, చెస్, డాన్సులు, ఆటలు పాటలు, ఇతర అంశాలు నేర్పించబడునున్నారు. పై అంశములలో విద్యార్థులకు ఉచితముగా శిక్షణ ఇచ్చుటకు స్వచ్ఛందంగా ఆసక్తి ఉన్న ఫ్యాకల్టీలు ముందుకు వచ్చి తమ సేవలు అందించగలరని గ్రంథ పాలకురాలు కోరారు. ఈ క్యాంపు జరిగినంతవరకు పిల్లలకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి స్నాక్స్, మజ్జిగ, శీతల పానీయాలు అందించవచ్చున్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి పంపవలసినదిగా విజయ కుమారి కోరారు.

## బిజెపి కార్యాలయంలో మన్ కీ బాత్



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని భాజపా నూత న కార్యాలయంలో మన్ కీ బాత్ ప్రోగ్రాం నందు కార్య కర్తల సమక్షంలో జరిగింది అని మండల ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ కుమార్ ఎలక్ట్రానిక్ మీడియా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు పల్లెం శ్రీనివాసులు, జిల్లా ఓబీసీ కార్యకర్తలు సెల్ సంజీవులు వెంకటేశ్వర్లు, ఓబిసి మండల అధ్యక్షులు షాపూర్ శివ నాగేంద్ర, కంభం మండల కోశాధికారి కనుమర్లపూడి బాలసుబ్బయ్య కోశాధికారి, యన్నం శేషయ్య, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని హాజరయ్యారు.

# శ్రీరాముని మార్గం ఆచరణీయం



వేటపాలెం, మేజర్‌న్యూస్: శ్రీరాముడు ఆచరించిన ధర్మ మార్గం నేటికీ ఆచరణీయమని స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డా.సి.నారాయణ స్వామి తెలిపారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో ఆదివారం ప్రోబస్ క్లబ్ నెలవారీ సమావేశంలో ఆయన ఆధునిక కాలంలో రామాయణం ప్రాముఖ్యత అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి శ్రీరాముడు ఆచరించిన ధర్మ మార్గం ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తే ప్రశంత జీవితం గడపవచ్చని తెలుపుతూ రామాయణ కావ్యంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. అనంతరం క్లబ్ తరుపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఆవుల పున్నయ్య, ఉపాధ్యక్షులు బుద్ధి సుబ్బరామయ్య, కార్యదర్శి బీరక సుబ్రహ్మణ్యం, కోశాధికారి బొడ్డు కోటేశ్వరరావు, గొల్లపూడి సీతారాం, స్వర్ణ ప్రయాగరావు, కొసనం నాగమాంబ, సభ్యులు పాల్గొన్నారు.

## బహుమతి ప్రధానం చేసిన విన్నకోట సురేష్




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలం లోని అడవి పంచాయతీ కృపానగర్ లో ఏపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు కృపా నగర్ గ్రామ పంచాయతీ ప్రజల ఆహ్వానం మేరకు ఆదివారం ఫైనల్ లో గెలిచిన జట్టులో మూడోవ బహుమతి బాపట్ల నియోజక వర్గం జనసేన నాయకులు విన్నకోట సురేష్ ప్రదానం చేసి క్రీడాకారులను ప్రోత్సహించి చదువుతోపాటు క్రీడల్లో కూడా ముఖ్యపాత్ర పోషించాలని యువతకు సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసై నికులు కారుమూరి అంజేనేష్, పసుపులేటి మహేష్, పడమటి ధర్మారావు గౌడ్, విష్ణుమొల కల చంద్రమోహన్, తిరుమలశెట్టి సాగర్, కం చర్లపల్లి నరేంద్ర, నరేష్, సాంబ సతీష్, కొల్ల కార్తీక్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మండల తహశీల్దార్ బదిలీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న డి.మంజు నాధరెడ్డిని యర్రగొండపాలెం తహశీల్దారుగా బదిలీ చేస్తూ అదేవిధంగా మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.రవీంద్రారెడ్డిని మండల తహశీల్దార్‌గా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికా రులు కలెక్టర్ కార్యాలయం నుండి ఆదేశాలు జారీ చేశారు.

## కోడి పందెం రాయుళ్లు అరెస్టు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపు పాలెం గ్రామ సమీపంలో కోడి పందాలు వేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ కె.అంకమ్మ పోలీస్ సిబ్బంది ఆదివారం ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద కోడి పుంజు, రూ. 1400లు నగదును స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు టిడిపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం 28వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు వేమూరులోని గణపతి కళ్యాణ మండపంలో జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలియజేశారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మరియు మన ప్రియతమ నాయకులు వేమూరు శాసనసభ్యులు హాజరవుతారని ఈ సమావేశానికి భట్టిప్రోలు గ్రామం నుండి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తప్పక హాజరు కావాలని సాయిబాబా విజ్ఞప్తి చేశారు.సాయంత్రం మూడు గంటలకు భట్టిప్రోలు పార్టీ కార్యాలయానికి విచ్చేస్తే అక్కడ నుండి ద్విచక్ర వాహనాలపై వేమూరు తరలి వెళ్లేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సాయిబాబా తెలిపారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్:గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరం ను నిర్వహిస్తున్నట్లు కొల్లూరు గ్రంథాలయ అధికారి వై రాంబాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు గ్రంథాలయంలో జరిగే విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తకాలు చదవటం, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం తదితర సృజనాత్మక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కదులుతున్న రైలు ఎక్కుతూ కాలికి గాయం



బాపట్ల మేజర్ న్యూస్: కదులుతున్న రైలు ఎక్కుతూ ప్లాట్ఫామ్ మధ్యలో కాలు ఇరుక్కొని గాయమైన సంఘటన బాపట్ల రైల్వేస్టేషన్లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. షార్వాన్ అనే వ్యక్తి చీరాల నుండి ఖమ్మం సింహపురి ఎక్స్ప్రెస్‌లో వెళ్తుండగా బాపట్ల రైల్వే స్టేషన్ లో దిగి వాటర్ పట్టుకుంటుండగా రైలు కదలడంతో అప్రమత్తమై పరిగెత్తుకుంటూ రైలు ఎక్కుతున్న క్రమంలో ఫ్లాట్ ఫామ్ కు రైలుకు మధ్యలో కాలు పడి కాలుకు తీవ్ర గాయం అయ్యింది. స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న బాపట్ల జిఆర్పియఫ్ కానిస్టేబుల్ పావని, ఆర్పియఫ్ పోలీసులు వెంటనే స్పందించి బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి సిఫార్సు చేశారు.

## పహల్గాం దాడికి నిరసనగా క్రైస్తవుల శాంతియుత ర్యాలీ



టంగుటూరు, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాములో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని దారుణంగా హత్య చేయటాన్ని ఖండిస్తూ దానికి నిరసనగా టంగుటూరు పట్టణ క్రైస్తవ సోదరులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన శాంతియుత ర్యాలీ టంగుటూరు అంబేద్కర్ నగర్ నుండి ప్రారంభమై ట్రంకు రోడ్డు లోని నాలుగు కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిలో మరణించిన టూరిస్టుల కుటుంబముల కొరకు, భారతదేశ మతసామరస్యం కొరకు, పరిపాలించే దేశ నాయకులు కొరకు టంగుటూరు పట్టణ దైవ సేవకులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

# ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహా సభలు




**ఆగస్టు 20 తేదీ నుండి జరిగే సభలను జయప్రదం చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆగస్టు 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు పోరాటాల పురిటి గడ్డ అయిన ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించేందుకు సిపిఐ రాష్ట్ర సమితి నిర్ణయించుకున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వామపక్ష ఉద్యమంలో రాష్ట్రానికి అత్యధిక రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన జిల్లా ప్రకాశం జిల్లా అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు, అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకయ్య, 80 రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మానం ఆంజనేయులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు వంటి రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన ఘనత ప్రకాశం జిల్లాది అన్నారు. 92 వసంతాల అన్న నల్లూరి వెంకటేశ్వర్లు నాయకత్వంలో పార్టీ వంద సంవత్సరాల వేడుకలలో, ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల వ్యాపారవేత్తలు తమ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించి రాష్ట్ర మహాసభకు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఏపీ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవఅధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు తొలిసారిగా ఒంగోలులో నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీ నాయకులే కాకుండా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు విజయవంతం కావాలని కోరుకోవడం ఆహ్వానించితగ్గ విషయం అన్నారు. సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య కార్య క్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మారం ఆంజనేయులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకయ్య, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి సుభాన్‌నాయుడు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే. నాగేశ్వరరావు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, ఎస్‌టియు నాయకులు రఘునాథ్ రెడ్డి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పీకే రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదాలతో పాటుగా పలువురు పార్టీ 28 రాష్ట్ర మహాసభల నిర్వహణకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా ముగిసిన కొమ్మాలపాడు ఉరుసు ఉత్సవాలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో శనివారం నుండి జరుగుతున్న ఖాదర్ మస్తాన్ అలీషా మరియు దరియా హుస్సేన్ అలీషా లా 122వ ఉరుసు మహొత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి శనివారం గంధం మహొత్సవం నిర్వహించి ఆదివారం నైవేద్యాలు దీపారాధనలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి మ్రొక్కులు తీర్చుకున్నారు.

## నగర పంచాయతీ పారిశుద్ధంపై ఆది నుంచి అదే దూకుడు

**నగర పంచాయతీలో పారిశుధ్యంపై తగ్గేదే లేదంటున్న కమిషనర్**

**శభాష్ కమిషనర్ అంటున్న నగర పంచాయతీ ప్రజలు**



పొదిలి, మేజర్‌న్యూస్: ఇటీవల నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కేఎల్ఎన్ నారాయణరెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. నగర పంచాయతీలో పారిశుద్ధ్య చర్యలపై చలించిన ఆయన వేకువజామునుండే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్న పారిశుద్ధ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సాధించారు. అందులో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు వీధి వీధిలో చేస్తున్న పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందిస్తున్నారు. తనే స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరిస్తూ ఉండడం పలువురిని ఆశ్చర్యాన్ని గురి చేస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఫలితాలు ఏ విధంగా ఉంటాయో అనేది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి పనితీరును చూస్తే ఇట్టే అర్థమవుతుందని పలువురు బాహాటంగా చెబుతున్నారు. నగర పంచాయతీలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించిన నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డిని నగర పంచాయతీ ప్రజలు శభాష్ అంటున్నారు.

## నేటి నుంచి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయంలో ఈనెల 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ఉచిత వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆదివారం తెలిపారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు శిక్షణతరగతులు నిర్వహించబడును. స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్‌క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్, క్యారమ్స్ తదితర అంశాలు నేర్పించబడును. పై అంశాల్లో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చుటకు స్వచ్ఛందంగా ఆసక్తి కలిగిన ఫ్యాకల్టీలు ముందుకు వచ్చి తమ సేవలు అందించగలరని ఆయన కోరారు. ఈ తరగతులు జరిగినంత వరకు పిల్లలకు దాతల ద్వారా మజ్జిగ,స్నాక్స్,శీతల పానీయాలు అందజేయబడును. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా గ్రంధపాలకుడు తెలిపారు.

## ప్రేక్షకులను అలరించిన నాటకోత్సవాలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు వారి నాటకం ప్రదర్శించేశారు. నాటకీకరణ దర్శకత్వం శ్రీనివాసరావు పూలదాసు నిర్వహించారు...మన సమాజంలో అందరి జీవితాలు ఒకేలా ఉండవు-అందరి కోరికలు ఇష్ట ఇష్టాలు కూడా ఒకేలా ఉండవు. ఒకరి యిష్టాలు ఇంకొకరికి పిచ్చిలా, చాదస్తంలా కూడా అనిపిస్తూ ఉంటాయి. ప్రస్తుత కాలంలో ఆధారాలను సంప్రదాయాలను గౌరవిస్తూ ఆదరించే వారిని అదోరకంగా చూడడం కూడా మామూలు అయిపోయింది. తాత తండ్రుల నుండి వంశపారంపర్యంగా ఆచారంగా వస్తున్న' హరిదాసు 'వృత్తిని ఎంతో ప్రేమతో కొనసాగించాలని అనుకున్న కోటేసు అనే వ్యక్తికి ఎలాంటి అడ్డంకులు, ఇబ్బందులు, అవమానాలు ఎదురయ్యాయి,వాటిని ఎలా తట్టుకున్నాడు వాటిని అధిగమించి అతను తన కోరికను తీర్చుకోవడానికి ముందుకు నడిచాడా లేదా అనే కదాంశంతో సాగేదే హరిలోరంగ హరి సాంఘిక నాటకం సారాంశం. ఇందులో నటీనటులు సురభి రాఘవ, సాయి దీపిక, స్వరూప్ మిరియాల,పవన్ కళ్యాణ్, శ్రీనివాసరావు, కొండలరావు, సురభి లలిత, గట్టు రవి తదితరులు నటించారు. రెండవ ప్రదర్శనగా "ఉక్కుసంకెళ్ళు" నాటికను ప్రదర్శించారు. రచన సింహప్రసాద్ దర్శకత్వం సినీ నటులు ఉప్పలూరి సుబ్బారాయ శర్మ. మత్స్యకారులను హుబ్లీ నదిలో వేటకు వెళ్లకుండా బ్రిటిష్ పాలకులు అడ్డగించటంతో మత్స్యకారులంతా రాణి వద్దకు వెళ్ళి మొరపెట్టుకోగా,ఆమె బ్రిటిష్ పాలకులకు పదివేల డాలర్లు సుంకం కట్టి కొంత ఏరియాను లిఖితపూర్వకంగా వ్రాయించుకున్నారు. ఆ ఏరియాకు సంకెళ్లు ఏర్పాటు చేసింది. దీంతో బ్రిటిష్ పాలకుల రవాణాకు ఇబ్బంది కలగడంతో ఏమి చేయాలో పాలు పోక బ్రిటిష్ పాలకులు ఆమెతో రాజీ వచ్చి మత్స్యకారులకు జీవనోపాధి కలిగేవిధంగా ఉత్తర్వులు ఇచ్చారు. ఈమేరకు మత్స్యకారులు రాణికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కథా సారాంశం తో సాగిన ఈ నాటకం ప్రేక్షకులను ఆలోచింపజేసింది. అనంతరం కావూరి సత్యనారాయణ రచన,యేపూరి హరిబాబు దర్శకత్వంలో చిగురు మేఘం నాటికను ప్రదర్శించారు. ఈనాటికలోని నటి నటుల హావభావాలు ప్రేక్షకులను రంజంపచేసాయి.

## కోతి కోటయ్య దినకర్మలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎనికెపాడు అంబేద్కర్ నగర్లో ఆదివారం ఎస్సీ సెల్ టిడిపి నాయకులు కోతి కోటేశ్వరరావు తండ్రి కోటయ్యకు సంతనూతలపాడు శాసనసభ సభ్యులు బిఎన్ విజయ్ కుమార్ తదితరులు ఘన నివాళులర్పించారు. కోటయ్య కుమారులైన ఎల్లమంద, బాలకోటయ్య, కోటేశ్వరరావు, చిన్న బుజ్జి లకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోటయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, ఎనికెపాడు సర్పంచి తలారి వెంకట్రావు, బిజెపి జిల్లా నాయకులు సంకే సుబ్బారావు, మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంటు టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి టీ.నరసింహారావు, చీమకుర్తి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, ఎస్సీ సెల్ నాయకులు నూక తోటి ఈశ్వరరావు, జి.చేజర్లయ్య తలారి కోటయ్య, ఎస్.కొండల రావు ఇస్తర్ల శ్రీనివాసరావు, టి. జాన్సన్ బుడంగుంట నాగేశ్వరరావు, పాలపర్తి శ్రీనివాసరావు, ఎన్.సుందర్ రావు, అట్లూరి అశోక్, వి.కోటేశ్వరరావు, డి.బాబురావు, నాగరాజు, ఏ.సుబ్బారావు, మార్పుడి శ్రీను, రామాంజనేయులు, నంద్యాల శ్రీనివాసరావు, మార్బుడి చిన్న, జి.ఆంజనేయులు, దాసరి వెంకటేశ్వర్లు, డి.ప్రకాశం, బి.అనిల్, పాలేటి లక్ష్మీనారాయణ, తదితరులు కోటయ్యకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఆదిమూలపు సురేష్‌కి అన్నా జన్మదిన శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం స్థానిక జార్జి కాలేజీ నందు మాజీ మంత్రి, వైస్సార్సీపీ పి.ఏ.సి మెంబెర్, కొండపి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి డాక్టర్ అధిములపు సురేష్ జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు తెలిపారు.

# రాష్ట్ర మాజీ సైనిక సంఘం కార్యదర్శిగా సూరెడ్డి శివకుమార్



బాపట్ల, మేజర్‌న్యూస్: విశాఖపట్టణం ద్వారకానగర్ లోని విశాఖ పబ్లిక్ లైబ్రరీ హాల్ నెంబర్ 2 లో ఆంధ్రప్రదేశ్ ఎక్స్ నావెల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నావెల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ ఎన్నుకోబడిన సందర్భంగా నావెల్ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన సత్కార సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంగ్ర సాంబశివరావు. ముఖ్య అతిథులు తాంగ్ర మాట్లాడుతూ విద్యావంతుడు కార్యసాధకుడిగా పేరుగాంచిన ప్రముఖ న్యాయవాది డాక్టర్ సూరెడ్డి శివకుమార్ లాంటి క్రమశిక్షణ కలిగిన సీనియర్ మాజీ సైనికుడు రాష్ట్రానికి జరిగిన ఎన్నికలలో ముఖ్య బాధ్యత అయినటువంటి ప్రధాన కార్యదర్శిగా గెలవటం శుభ పరిణామం అని కొనియాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్‌తో పాటు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడిన తరువాత మొదటి సారి విశాఖపట్నం వచ్చిన తాంగ్ర సాంబశివరావును కూడా ఘనంగా సన్మానించిన ఆంధ్ర ప్రదేశ్ మాజీ నావెల్ అసోసియేషన్ సభ్యులు. పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో నావెల్ ఆఫీసర్ వినయ్ నర్వాల్ తో పాటు అసువులు బాసిన భారతీయులకు నివాళులు అర్పించి భారతమాతకు జేజేలు పలికారు. ఈ కర్యక్రమానికి అధ్యక్షత నావెల్ అసోసియేషన్ అధ్యక్షత షేక్ రబ్బానీ పాషా వహించగా, పాపారావు, యం రామకృష్ణారావు, డాక్టర్ విజయ్ కృష్ణా రావు, బి వాసుదేవరావు, బి మహేష్, మస్తాన్ వలి రమేష్, నళినీ గోవింద్, జి వి సురేష్, కే లోకేష్ రావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## టిడిపి కంబాలదిన్నె అధ్యక్షుడిగా మన్నం రమణయ్య



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలదిన్నె తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మన్నం రమణయ్య ఎంపికయ్యారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి సంస్థాగత ఎన్నికలలో కార్యకర్తల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంబాలదిన్నె టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మన్నం రమణయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన్నం రమణయ్య పంచాయతీ పరిధిలోని కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండటం పట్ల వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కష్టపడి పని చేసే వారికి తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందన్నారు.

## చోడవరం గ్రామం పంచాయతి అధ్యక్షులుగా సానా బాలకోటిరెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చోడవరం గ్రామ పంచాయతీకి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ పంచాయతీ అధ్యక్షులుగా సానా బాల కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరికుంట ఏసును ఏకగ్రీవంగా గ్రామంలో పార్టీ సమావేశం పెట్టి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కుమార్, మండల టీడీపీ నాయకులు కొండూ విజయ భాస్కర్ రెడ్డి, బొబ్బా తిరుపతి రెడ్డి, సానా వెంకట నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి, మేకల నారాయణ, సానా నారాయణ రెడ్డి, తాజా మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సూరపురెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు కుటుంబ సభ్యులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం





బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక రోడ్డు ముత్తాయిపాలెంలో శనివారం అర్ధ రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అటుగా వస్తున్న స్థానికులు ప్రమాద ఘటనను గుర్తించి 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. టీఎస్ 09 ఇ ఎం 5384 నెంబర్ గల కారు సూర్యలంక నుండి బాపట్ల వస్తున్న క్రమంలో వేగంగా వచ్చి కోమలి రిసార్ట్స్ వద్ద కరెంటు స్తంభానికి ఢీకొంది. బాపట్ల మండలం రాంనగర్ కు చెందిన దండుప్రోలు కృపారావు (36) ఘటనా స్థలంలో మృతి చెందాడు. బాపట్ల పట్టణం పటేల్ నగర్ రెండవ వీధికి చెందిన పెరుమాళ్ళ అజయ్ కుమార్ గుప్త తలకు గాయమైన కారణంగా ప్రధమ చికిత్స అందించారు ఏరియా వైద్యశాల వైద్యులు. మెరుగైన వైద్యం కోసం తండ్రి పెరుమాళ్ళ సుబ్బారావు చీరాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆకస్మిక స్థితిలో ఉన్నాడని పరిస్థితి విషమంగానే ఉందని సమాచారం. ఈ ఘటనపై రూరల్ సీఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఉగ్రవాద దాడిని ఖండిస్తూ నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మహాల్గమ్ దాడిలో ఉగ్రవాదులు జరిపిన ఎన్కౌంటర్లో 26 మంది భారతీయులు మృతి చెందిన సందర్భంగా నిరసనగా ఆదివారం నిజాంపట్నంలో మాజీ సైనికుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ భారతదేశంలో అందమైన రాష్ట్రం కాశ్మీర్ అన్నారు అలాంటి ప్రదేశంలో టూరిస్టులకు అందమైన ప్రదేశం గా ఉండి ప్రభుత్వానికి ఆదాయం వనరులు వస్తుంటే అది తట్టుకోలేక ఉగ్రవాదులు దుర్మార్గపు చర్యలకు పాల్పడ్డారన్నారు వారికి వ్యతిరేకంగా మన మంతా కలిసి పోరాడే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రమత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ జంబు కాశ్మీర్ లో జరిగిన దాడిని ఖండిస్తూ ఇలాంటి చర్యలు మరలా పునర్వతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను అణచివేసే చర్యలు చేపట్టాలన్నారు. సందర్భంగా మెయిన్ బజార్ ఇంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాజర్ ఖాన్, మరియు మాజీ సైనిక అసోసియేషన్ పెద్దలు మరియు సైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాడరేవులో ఉచిత వైద్యశిబిరం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వాడరేవులో శ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారి ఆశ్రమం ఆవరణలో నిర్వహించిన ఉచిత షుగరు వ్యాధి వైద్య శిబిరానికి చక్కటి స్పందన వచ్చింది. వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1276 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మేనేజర్ నారాయణం సురేష్ మాట్లాడుతూ రెండు నెలలకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఆశ్రమ శిబిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేసమన్నారు. షుగర్ వ్యాధి బాధితులు ఎక్కువ సమయం వేచి ఉండ కుండా వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శిభిరానికి వచ్చిన వారందరికి వేగంగా వైద్య పరీక్షలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి త్వరగా పరీక్షలు చేసినట్లు తెలిపారు. అనంతరం వైద్యులు రోగులకు షుగరు వ్యాధిపై అవగాహన కల్పిం చారు. వేసవిలో తీసుకోవాలసిన జాగ్రత్తలు వివరించారు. ఆహారపు అలవాట్లు మార్చుకు ంటే షుగర్ నియంత్రణలో ఉంటుందని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా శారీరిక దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం బాపట్ల పట్టణం లోని ఎన్జీవో హోంలో జిల్లా అధ్యక్షులు ఏ శివాజీ గణేషన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డి ఎల్లయ్య, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే కోటేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖలో ఉన్న ఉద్యోగస్తులు వారి సమస్యలను రాష్ట్ర అధ్యక్షులకు తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న సిపిఎస్ విధానాన్ని దివ్యాంగులకు మినహాయింపు నిబంధనలు లేకుండా ఏడు సాధారణ సెలవులు దివ్యాంగ ఉద్యోగులకు వర్తింపు చేయాలని ఫేషియల్ అటెండెన్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ సమస్యలన్నిటిని కూడా ప్రభుత్వంతో సంప్రదించి దివ్యాంగులకు మేలు చేకూరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి శివ, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాస్ రావు, మురళి, కృష్ణమోహన్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## రాతి ముఖ మండప నిర్మాణమునకు దాతల విరాళాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం రాతి ముఖ మండప నిర్మాణమునకు అద్దంకి పట్టణంలోని కాకాని పాలెంకు చెందిన కీశే కాకాని హనుమంతరావు కుమార్తెలు మేడా రాధిక రూ 1,01,116/-, భీమని విజయలక్ష్మి రూ 1,01,116/- లు విరాళా న్ని వారి తమ్ముడు కాకాని అశోక్ ఆదివారం మధ్యాహ్నం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకి అందించారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గంగా భవాని అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు జిల్లా నలుమూల నుంచి వచ్చిన మహిళా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ అమ్మవారి పూజారి పీ.విజయలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ పూజారి ప్రకాష్ రావు శర్మ, కామేశ్వర శర్మ వచ్చిన భక్తులకు గోత్రనామాలు అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తెలత్తకుండా ఆలయ చైర్మన్ కే.గురుబ్రహ్మం, రికార్డ్ అసిస్టెంట్ ప్రసాదు అన్ని ఏర్పాట్లు చేశారు.

# నామినేటెడ్ పదవులలో విశ్వబ్రాహ్మణులకు ప్రాముఖ్యత ఇవ్వాలి

## విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి



పొదిలి, మేజర్‌న్యూస్: నామినేటెడ్ పదవుల్లో విశ్వబ్రాహ్మణులకు ప్రాముఖ్యత ఇవ్వాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాస చారి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక దర్శి రోడ్డులోని సామంతపూడి నాగేశ్వరరావు అడితిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు అనేకమంది కూటమి ప్రభుత్వానికి ఓట్లు అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం గెలుపులో కీలక పాత్ర పోషించిన విశ్వబ్రాహ్మణులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలు నామినేటెడ్ పదవుల్లో విశ్వ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. అలాగే విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. జిల్లాలో 10 తరగతి లో 500 మార్కులు, ఇంటర్లో 850 పై మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సామంతపూడి నాగేశ్వరరావు, మర్రిపూడి సంఘం నాయకులు ఈదుముడి రవి ప్రసాద్, వినుకొండ శ్యామల, రాష్ట్ర నాయకులు చెన్నుపల్లి బ్రహ్మానందం, చందలూరి శేష బ్రహ్మచారి, దొడ్డ విశ్వనాథచారి, నిమ్మకూరు మాల్యాద్రి, కనిగిరి,అద్దంకి నాయకులు అజయ్ కుమార్ తువ్వ పాటి జగన్నాథచారి, కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు రాచర్ల శేఖర్, గుత్తికొండ కళ్యాణ్, వడ్డమాని నారాయణ, తదితర మండలాల విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని సిపియం నేతలు పరిశీలన



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: ఈ ఏడాది రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని మండల సిపిఎం నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. ప్రాయ మండలంలోని వెలిగండ్ల రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం ద్వారా కందులు కొనుగోలు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడగా ఈ ఏడాది కంది పంట దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధర లేదన్నారు. గత ఏడాది ప్రైవేట్ మార్కెట్లో రూ. 11వేలు పలకగా ఈ ఏడాది రూ. 6500లు మాత్రమే ఉందని రైతులు తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసే కేంద్రాలకు కందులు అమ్మాలంటే ఈకేవైసీ చేయాలి, కానీ కొంతమంది రైతులు అవగాహన లేక ఈకేవైసీ చేయించలేదని, ముఖ్యంగా కౌలు రైతులు ఈ కేవైసీ చేయించలేదు. ఈకేవైసీ చేయించిన వారి వద్ద ఎకరాకు నాలుగు క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎక్కువ దిగుబడి వచ్చిన రైతులు బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన వస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈకేవైసీ సంబంధం లేకుండా రైతుల వద్ద ఉన్న అన్ని కందులు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కౌలు రైతులకు ఈకేవైసీ లేక బయట మార్కెట్లో సరైన ధర లేక ప్రభుత్వ కేంద్రాల్లో అమ్ముకోలేక ఇబ్బంది పడుతున్నట్లు నా దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వారు స్పందించి కౌలు రైతులకుఈకేవైసీ చేయించని రైతులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సిబ్బంది జప్పుల్ల, కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ బాధ్యులు కేసరి రమణారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, రైతులు వెంకట నరసయ్య, ఎన్.వెంకట్రెడ్డి, ఎన్.నారాయణ, గోడి రాములు ఉన్నారు.

# కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల సేవలు అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా ఏడవరోజు ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శీలంవారిపల్లె గ్రామంలో గతవారం రోజులుగా వ్యవసాయ కళాశాల యన్ యస్ యస్ కార్యక్రమ ఇంచార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీవిద్య అధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చివరిరోజు ఆదివారం గ్రామంలో పశువైద్య సిబ్బందిచే పశువైద్య శిబిరం నిర్వహించి గ్రామంలో పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా రైతులు వ్యవసాయ సంబంధిత సమాచారం సిబ్బందిని విద్యార్థులను సంప్రదించి ఆర్థికంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందాలని తెలిపి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సిబ్బందికి విద్యార్థులకు గ్రామస్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుబీఅతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, మాజీ ఎంపిటిసి యం.వి.నారాయణరెడ్డి, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జర్మనీలో ఉన్నత చదువుల కోసం వెళ్లి అనారోగ్యంతో మృతి



గిద్దలూరు, మేజర్ న్యూస్: కంచిపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా కూతురు రెహానా బేగం ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లి అక్కడ హాల్ పట్టణంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడం జరిగింది. గత సంవత్సర కాలం నుండి బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడిన పరిస్థితి విషమించడంతో గత సోమవారం తుది శ్వాస విడిచారు. ఈ నెల 28వ తేదీ కంచిపల్లె గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. గ్రామానికి సేవాలాందించాలన్న గొప్ప సంకల్పంతో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి ఈ విధంగా మరణించడం గ్రామస్తులందరిని శోకసముద్రంలో ముంచేసింది.

# ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు



వేటపాలెం, మేజర్ న్యూస్: ఇటీవల పదవ తరగతి ఫలితాలలో జిల్లా పరిషత్ హైస్కూల్ పంది ళ్ళపల్లికి చెందిన సజ్జా దివ్యశ్రీ 596 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో బాపట్ల జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖరరావు ఆధ్వర్యంలో 550అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన 20 మంది స్టూడెంట్స్ ఇళ్లకు వెళ్లి వారి పేరెంట్స్ సమక్షంలో వారికి స్వీట్స్ ప్యాకెట్స్ అందించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎస్.లలితా పరమేశ్వరి, ఉమ్మిటి వేణుగోపాల రావు, బుద్ది మోహనరావు, గుంటూరు శివ శంకర్, కర్ణ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న టిడిపి యువనేత తోట చిన్నా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం టిడిపి యువ నాయకులు, సి.ఎస్.పురం పట్టణ టిడిపి అధ్యక్షుడు తోట వెంకటరావు(చిన్నా) స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు తోట చిన్నాను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తోటచిన్నా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత విజయవంతంగా చేయాలని అదేవిధంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గం సస్యశ్యామలంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని శ్రీనారాయణస్వామిని ప్రార్థించినట్లు చిన్నా తెలిపారు.

## నేటి నుంచి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గంథాలయ పాలకురాలు ఏ.లక్ష్మీనరసమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం 40రోజులు వరకు నిర్వహిస్తున్నట్లు ప్రతిరోజు ఉదయం వేళలో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా ఈ శిబిరంలో పుస్తక పఠనం క్విజ్ ఆటలు పోటీలు ఏర్పాటు చేస్తారని తద్వారా విద్యార్థుల ప్రతిభ వెలికి తీసేందుకు దోహదం చేస్తామని ఆమె తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరానికి పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ఈ 40 రోజులు ఉదయం పూట గ్రంథాలయంకు పంపించాలని గ్రంథాలయంలో ఉండే పలు పుస్తకాలు పత్రికలు ఉండే అంశాలు తెలుసుకోవచ్చని ఆమె తెలిపారు.

## ఘనంగా కె ఎస్ ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఎండి జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకులు, కె ఎస్ ఆర్ ఇన్ఫ్రా స్ట్రక్చర్స్ ఎండి జన్మదిన వేడుకలు ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారి పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుల సమక్షంలో ఆయన భారీ జన్మదిన కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యుత్ కాంట్రా క్టర్ తానికొండ వెంకట్రావు, బూత్ కన్వీనర్ కాటూరి హనుమంతరావు, పరిటాల గిరిబాబు, కాటూరి శ్రీను, బొప్పేపల్లి సురేష్, పమిడి ఆంజనేయులు, కాటూరి వంశి, కాటూరి వాసు బాబు, చాగంటి రాజశేఖర్, తంతులూరి వెంకట్రావు, వీరగంధం వెంకట్రావు, రమేష్, కంచర్ల వెంకట రమేష్, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు (ఎంపీ) తదితరులు పాల్గొని దుబాయ్ శీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు కీ.శే మల్లె బోయిన పెద్దన్న విగ్రహావిష్కరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీ.శే మల్లెబోయిన పెద్దన్న మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సీతారాంపురం గ్రామంలో సోమవారం జరుగును. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించడం జరుగుతుంది. కాబట్టి మండలంలోని 23గ్రామ పంచాయతీల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

